

2 రంగాలకు ఉపయోగం

యుద్ధకాలంలో పౌరునికి, యోధునికి—యిద్దరికీ కష్టజీవనమె. సెలవరోజులు తక్కువ; పనికష్టతరమైనది; విరామసమయము నుహా అరుదు. అందువల్ల ఆ విరామ సమయాన్ని సక్రమంగా వినియోగించాలి. ఒక పుస్తకమో పత్రికనో చదువుకోవడము,—చక్కగా లేయూరుచేసిన నేదదీర్చే టీ సేవించడము— యింతకన్నా మించినదేమంది. మార్గం యేమున్నది ?

టీ మిమ్ములను ఉత్సాహపరుస్తుంది ; అనాటి చికాకులు మరపింపజేస్తుంది. టీ యెటువంటి ప్రమాదమూ కలుగజేయకుండా ఉపాయం యిస్తుంది. టీ, వేడిగావున్నప్పుడు చలవచేస్తుంది, చలిగావున్నప్పుడు వేడినిస్తుంది. టీని మీ ఆప్తమిత్రముగా తలచండి ; మీ విరామసమయాన్ని దాని సాంగత్యములో హాయిగా గడపండి.

ఇండియన్ టీ

జత్తీ సమయాలలో పేవుమరలండి

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డుచే ప్రకటితము. IK 234

ఇండియా టీలలో అత్యుత్తమము

లిప్టన్స్ వైట్‌లేబుల్



LTK 81 W.

హరనాథ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్

ఆయిల్ Expellors ను చవుగా బెజవాడనుండిగాని లాహోరునుండిగాని వలయువారికి రెడీస్టాకునుండి సరఫరా చేయబడును.



ఇవిగాక మావద్ద అన్ని మిల్లు సామానులు Expellors సామానులు సరసమైన ధరలకు అమ్మబడును.

ప్రొప్రయిటరు :—చుండూరి సీతారామయ్య,

కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, బెజవాడ.

ఖరీదైన ఫిలడెల్ఫియా

ప్రసిద్ధమైన

చెస్నీస్ వజ్రాలు

WHEEL BRAND

అన్ని పట్టణాలలోనూ పరాయివ్యాపారులవద్ద దొరకును

చెస్నీ, రాధాకృష్ణ & కం.

కథ

పతిత

"నేను అలాగే తలుస్తూ వచ్చానమ్మగారూ !"

యజమానురాలు లక్ష్మి వేపు చూస్తూ, "యెన్నాళ్లయిందీ ?" అని ప్రశ్నించింది.

"దాదాపు యేడు సెలలండమ్మగారూ."

"ఆయితే యీ యేడు సెలలూ మమ్మల్ని మోసగిస్తు వచ్చావన్నమాట ?"

"మూడు సెలలు సరకు యీ విషయం గ్రహించలేదండి."

యిన్ని సెలల్నుంచీ, పూజకు నా వద్ద కొచ్చే దానివి రోజూ .. నా వద్ద చదువు నేర్చుకొనేదానివి. ఒక్క మాట నన్నా చెప్పకపోయావేం ?"

"నేనావిషయం చెప్పివుంటే రక్షణం నన్నీ యింట్లోంచి పళ్ళగొట్టేవారు గారూ. అప్పుడు, యీ మూడెల్లనుంచీకూడ చెట్టిన డబ్బు లేకుండావుంటే, పస్తుండి చావవలె, ఆత్మహత్యచేసుకోవడమో జరిగేది."

"నువ్వట్లామాట్లాడుతుంటే, నాకలా గో వుంది లక్ష్మి." -

"నేను అనుభవించిన కష్టాలమూలాన అలా మాట్లాడవలసి వస్తూందండి."

"నీ రహస్యం నాగ్గర దాచలేకపోయావా? నామీద నమ్మకంలేకపోయిందా నీకు? నీ విషయములో యెప్పుడైనా కరినంగా వున్నానా చెప్పు "

"లేదండీ, మీలాంటి దయాస్వరూపురాలైన యజమానురాలు మళ్లీ లభించడం దుర్లభమమ్మగారూ! కానీ—"

"కానీ, యేమి ??"

"నిజంగా నమ్మకద్రోహం చేయడం నాకిష్టంలేకపోయింది అమ్మగారూ. అయినా, యిదిమీదట నాకన్నా వేరే యింకొకళ్ల విషయం తగు శ్రద్ధతీసుకోవాలండి."

సుగుణ మాటలు లక్ష్మి నభినందిస్తున్నట్టనుకున్నాయ్. లక్ష్మిపై వుండే దయ ప్రాయంలో తను పొరపడలేదని సంతోషించింది.

"నువ్వు చెప్పింది నిజమే కావచ్చు లక్ష్మి! నీ సంగతి ముందే తెలిసివుంటే, నిన్నీ యింట్లో వుండనిచ్చే దాన్ని కానేమో! యెంచాతంటే, నీమాదిరిగా యితర దాసీలు కూడా చెడిపోవడాని కాస్పదం వుండేది. నాతో చెప్పకుండడమే మంచిదైంది.. అవును . నువ్వు చెప్పినట్టు వేరే యింకొకళ్ల విషయమై నువ్వు తగు శ్రద్ధతీసుకోవాలి. నీ బిడ్డను జాగ్రతగా పోషిస్తానని ఆశిస్తున్నా లక్ష్మి."

"నాశాయశక్తులా ప్రయత్నిస్తానమ్మగారూ-!"

"పెద్దపిల్లా! ముందుముందు యెన్నికష్టాలు లోకంగావాలో గ్రహించలేకుండా వున్నావ్. యిరవైయేళ్ల యీడులోనే స్వశక్తితో ప్రపంచాన్నెదుర్కోవడం అంటే సామాన్యమా! నా మనస్సు తరుక్కుపోతూంది. లక్ష్మీ! అవస్థపడతావేమో! తప్పకుండా దేవుడు నీకు కష్టాలని మెదుర్కొనే శక్తినివ్వాలని ప్రార్థిస్తాను."

"ముందుకు చాల కష్టాలున్నాయని తెలుసమ్మగారూ! ఐనా దేవుణ్ణి ప్రార్థిస్తూనేవున్నా. దేవుడు నా కెప్పటికీ అన్యాయం చేయడు తల్లీ; యిన్నాళ్లు కూడ, బెట్టినడబ్బు లేమో కొద్దిగావున్నాయ్ వానితో కొన్నాళ్లు గడుపుతాను."

"నువ్వు క్రూరంగా మోసగింపబడ్డావ్ లక్ష్మి! నీవిషయంలో యింకా యెక్కువ జాగర్త తీసుకోవలసింది. నా బాధ్యతేది అసలు.. యింతకూ తప్పు నీదికాదుగదూ?

"తప్పెప్పటికీ ఆడదానిదే అవుతుందండి. కానీ అతను నన్నలా త్యజించవలసి వుండింది కాదు. అతనిదోషం అదే. మిగిలినదంతా నాదోషం. అంతేగాకుండా నేనతన్ని ప్రేమించానని మీకు తెలుసనుకుంటాను. అందువల్ల కలిగే హానియేమో లేదనుకున్నా. సాయంత్రం వేళల్లో షికారికి తీసుకెళ్లేవాడు. నన్ను ప్రేమిస్తున్నానని, తప్పకుండా పెళ్లిచేసుకుంటానని చెప్పాడు. కానీ నాకోరోజుకి పెళ్లివిషయం తెల్పేస్తూ వచ్చాడు . నాకతనిమీద నమ్మకం తగ్గిపోయింది. అతని సంపర్కం వదులుకొన్నాను. ఈ అవమానం చిక్కించుకుని సుందరి అతన్ని తనవలలో పడుకుంది. చివరికతను నన్ను న్యాయం చేశాడు "

"లక్ష్మి! నీకు చాల అక్రమం జరిగింది. నాకు రవంతైనా తెలియకపోయింది. యీ విషయం. తనకు కాటన్ మార్కెటులో తగినంత డబ్బు వస్తూనే పెళ్లిచేసుకుంటానన్నాడు. రామరామ! యెన్నడు నశిస్తుందో యీ కాటన్ మార్కెట్ జూదం! దీని మూలానా యెన్నిసంసారాలు చితికిపోయాయో! యెంతమంది అమాయకులు నాశనమయారో? యీయిండ్లో యెక్కడ చూచినా యీ క్రొత్తగోలే, యిల్లంతా కలుషితమైపోయింది దాంతో! యింతకూ కారణం—' అంటూ మధ్యలో ఆగిపోయి అటుయిటు పచారు చేయసాగింది.

"యీ గృహంలో నా జీవిత పర్యంతం అదే చూస్తున్నా.. దానివల్ల కలిగిన నష్టాలు చూచాను. నాకు యీ 'ఓపెనింగ్' 'క్లోజింగు' పట్ల జుగుప్స కలిగింది. గాని మూలాన నీలాంటివాళ్లు యిలా అధోగతి పాలవడం ప్రమాదం కాదు. యెంత వినాశం, తన్ని అగచాట్లు! తన చేతుల్తో మళ్లీ కష్టపుకుంది సుగుణ జరిగిన వుదంతాల్ని జ్ఞాపకం రాకుండా చేసుకోడానికి

"నిజమే అమ్మగారూ! యీ కాటన్ మార్కెట్టువల్ల గలిగే హాని అంతింతా కాదు. ఆ గోపయ్య భార్య సుభద్రమ్మ చూచారూ? పాపం యెన్ని అగచాట్లు పడుతూంటారో.. గోపయ్య డబ్బంతా తగలేస్తున్నాడు కాటన్ మార్కెటుమీద .. యైప్పుడూ విచారంగ వుంటుంది సుభద్రమ్మ. ఆ దుఃఖంతో తనయింటిపనులు కూడా సరిగా చేసుకోదు. పాపం అలా యెంతమంది యిల్లాళ్లు బాధలనుభవిస్తున్నారో."

"అరే! నేనతనలాంటి వాడినకోలేదే! యీ యింటివల్ల యిరుగు పొరుగు సంసారాలెన్ని నాశనమయ్యాయో! మంచికి బదులు చెడునే అభివృద్ధిచేసింది యిల్లు. యీ దురలవాటుని మానిపించాలని చాల పోరాడాను లక్ష్మి! కానీ ఫలితం లేకపోయింది. నాకళ్లతో యింకా యెంత వినాశం చూడాలో" . యీ కాటన్ మార్కెటు జూదం లాంటి మహామారి యింకోటిలేదు. మనవూళ్లోనే కాదు. యే పెద్దవూళ్లో చూచినా యీ గొడవే .. ప్రభుత్వం దీన్ని అరికట్టడానికి తగినచర్య తీసుకొనేవరకూ యీ అరిష్టం విజృంభిస్తూనే వుంటుంది...సరే ఆదంతా యిప్పుడెందుకు. నీ సంగతి ఆలోచిద్దాం. నీదగ్గిర యిప్పుడెంత డబ్బుందీ లక్ష్మి!"

"ఓ పాతిక రూపాయలండి."

"దాంతో యెన్నాళ్లు గడపగలవ్ ?"

"తప్పలేనమ్మగారూ! నా కనభవం లేదు . దెబ్బిస్తే మాయింట్లో యేమన్నా వుండనిస్తారేమో! . ప్రసవానికి ఆస్పత్రి తప్పిందిగారు."

లక్ష్మిదగ్గిరవుంటే డబ్బు! ఆమెకయే ఖర్చులుంటాయి ఆలోచిస్తూంది సుగుణ. ఆమె తిండి బట్టలకు, ఆస్పత్రి కివ్వాల్సిన డబ్బు, బిడ్డకు పాలు, బట్టలు, వగైరాలకు, పాతిక రూపాయాలేం సరిపోవయ్? తను యింకో పదిహేను రూపాయలిస్తే, ఓ మాదిరిగా సరిపుచ్చుకోవచ్చు . తేబీలు దగ్గిరకెళ్లి నోట్లను తీసియిస్తూ, "చూడు లక్ష్మి! యీపదిహేను పుచ్చుకో. మొత్తం నలభై రూపాయలైతాయి. కాస్త పొదుపుగా వాడుకున్నావంటే, కొన్నాళ్లు గడుస్తాయి. నీలాంటి దానిని వదులుకోవాలంటే నాకు చాలకష్టం వేస్తూంది. దానిగా నీ ప్రవర్తనలో ఒక్క లోటు కూడా లేకుండా వుండింది. అప్పుడప్పుడు నీవిషయం తెలియజేస్తుండు పుత్తరాల ద్వారా . మళ్లీ, జీవనోపాధి కావాల్సినప్పుడు, నావద్దకొస్తే, సహాయం చేయడానికి ప్రయత్నిస్తా" అంది.

యజమానురాలి సహృదయానికి, దయకు లక్ష్మిమనసు పుప్పొంగింది. ఆమె కు సాష్టాంగ ప్రణామంచేయా లనిపించింది కృతజ్ఞతతో.. ..

"అమ్మగారూ! మీ అంతటి దయగల వాళ్లు బహుఅరుదు. మీదయకు నేను పాత్రురాల్నికావని నాకు తెలుసు." అని తన కృతజ్ఞత వ్యక్త పరిచింది.

"పాలులక్ష్మి! దేవుడు నిన్నుతప్పకుండా, అను గ్రహించి. రక్షిస్తాడు .. యిక వెళ్లి నీపామానులు సర్దుకో. హృదయపూర్వకంగా నీ తప్పుకి పశ్చాత్తాప పడుతున్నావా?"

"తప్పకుండా అమ్మగారూ."

లక్ష్మిని పూజామందిరం లోనికి తీసుకెళ్ళిందామె. యిద్దరు మౌనంగా కృష్ణుని విగ్రహం యెదుట మోకరిల్లారు. సుగుణ యిలా ప్రార్థించింది. "నీ పుసర్వాంతర్యామి వి కృష్ణా! నీకు తెలియనివిషయా లేమున్నాయ్? నీ దాసురాలు, తప్పెద మాచరించింది... తన తప్పెదానికి పరితపిస్తోంది. అయినా పశ్చాత్తాప పడేవాళ్లని నువ్వు తప్పకక్షమిస్తావు. హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్న యీ పతితురాల్ని క్షమించి, కష్టాలను స్థైర్యంతో ఓర్చుకొనే శక్తి ప్రసాదించు కృష్ణా!"

ఇద్దరూ నమస్కరించి లేచారు. ఒకరి నొకరు ఆలింగనం చేసుకున్నారు. లక్ష్మి కళ్లల్లో నీళ్లుగిలిచాయి. మౌనంగా వెళ్లిపోయింది మెట్లుదిగి. .... తనవస్తువుల్ని సర్దుకొని వెళ్లిపోవ్వేసరికి. వంటింట్లో సిద్ధంగావున్నారు ఆయింటి దాసీజనం... యిక్కడ ముందుకొచ్చి, "పరిదర్శనమన్యవైరంలేమైనా వుంటే మరిచిపో లక్ష్మి! నామీద నీకింకా యేమైనా కోపం వుందా?" అంది.

నా కెవ్వరిమీదనూ యేలాటి విరోధ మూలేదు. యిన్నాళ్లు అందరం స్నేహంగా కలిసిమెలిసివున్నాం. అందరూ నన్ను దయతో చూశారు. అందుకు నేను నీకందరికీ కృతజ్ఞురాల్ని." అని వణకుతూన్న కంఠంతో జవాబిచ్చింది. "నిన్ను వదలాలంటే మాకు చాల కష్టంగావుంది. లక్ష్మి! నీ పరిస్థితు లప్పుడప్పుడు తెలియజేస్తుంటావుగదూ తప్పకి" అంటూ కళ్లనీళ్లలో సీత, లక్ష్మిని, కౌగలించుకొంది. ముగ్ధవంటలక్క లక్ష్మిని కౌగలించుకొని, "నిన్ను చూస్తుంటే నామనసు నీకొస్తూంది బిడ్డా! నాకొడుకే నీ కీవిధంగా ద్రోహం చెయడం, భరింపలేకుండావున్నాను నీకెం సహాయం కావాల్సినా నన్నుకోరు . యీడబ్బు లుంచుకో." అని ఓదార్చింది

"నాకక్కరలేదమ్మా! వుంచుకో . యింతమాత్రం నామీద సానుభూతివుంటే చాలు.. యజమానురాలి దయవల్ల నాకేమీ లోటులేదు "

అందరూ ఆమెని కౌగలించుకొని ముద్దెట్టుకున్నారు. కొంతమంది కన్నీళ్లు కార్చారు.. లక్ష్మి బరువైన హృదయంతో సెలవు పలికి వెళ్లిపోయింది. అందరి వీడ్కోలుతో . దైవ్రత గాలిహోరియని వీస్తోంది. చినుకులు కూడా పడుతున్నవి. గాలిలో వీ. విషాదకరశబ్దం వినబడుతోంది. ప్రకృతికూడా ఆమెపట్ల సానుభూతి ప్రకటిస్తూ, ఆమె ఆగమనాన్ని పంచుకుంటూ మౌ. . లి యిల్లాలి అశ్రువులతో విడుకొ భావదారికి "కాంధిగానాం కొప్పారి . కానీ మళ్ళీ యిక్కడా పృథివికి తిరిగి పోతూంటే లక్ష్మిభవిని స్వీకరించలేక .. రైలుపెట్టెలోంచి, ఆగుమనారి ఆయింటి వేపుచూస్తూ లక్ష్మి రెపమ్మాయంలో తన్ కాంటి నిస్సహాయురాలు పడుతూ పాలు చిత్రదుపుండి తోడే ప్రయాణీకులు తెలిసి నవంతాసుండా, పైన్ కెరుపుతో కన్నీళ్లు సుగుదు కొంటూ ఆగమిత్తే.... .

TIMES HAVE CHANGED!

రోజులు మారినవి

క్రీ॥ పూ॥ 800 సంవత్సరాల నాడు మొదటి రికార్డు చేసిన సన్‌డయల్ ఆహ్మదాబాద్. వెంటనే యీజిప్టులో గొప్ప స్పినిక్సు కట్టిన తర్వాత, ప్రజలు సూర్యగమనమనుసరించి తమ దినచర్యలు యేర్పరచుకొనుచు, ఒక మోటు రకము సన్‌డయలులో వేళ తెలిసికొనసాగినట్లు.

ఈ సన్‌డయలు వేళ తెలిసికోటానికి మొదటి సాధనం. తదనంతర శతాబ్దులలో, యీ సాధనాలు ఒకటి తర్వాత ఒకటి మారి, యిన్ని యేండ్ల అనుభవము పరిజ్ఞానము నిర్దుష్టమైన 'వెస్టెండ్' గడియారములకు మారినది ఇవి పనిచేయుటలో ఖచితము. డిజైనులో అధునికమైనవి, పనితనములో నిర్దుష్టమైనవి.



ఇంపరేటర్
18 క్యా॥ గోల్డు (గోల్డు యిన్నర్ డోం)
ఓపెన్ ఫేస్ ... రు. 450.

రవాణా యిబ్బందులవల్ల, ప్రకటించిన రకము లన్నియు సప్లయి చెయ్య నాధ్యపడకపోవచ్చును మావద్దనర్థరుండి నంతవరకు ఆర్డరులను సరఫరాచేయుటకు నద్యశక్తుల చేయగలిగినదము. చేపట కండ్రోలువల్ల లేటులాగు పంపలేనందుకు చింతిల్లుచున్నాము.

వెస్టెండ్ వాచ్ కంపెని, బొంబాయి అండ్ కలకత్తా

WEST END WATCH Co

Bombay • Calcutta

నాజూకు ప్రజలు ఎప్పుడు మా బట్టలనే కోరుతారు

తువాళ్లు

వక్కగుడ్డలు

- మంచి డిజైనులు
- నయనానందకరమగు షేడులు
- అద్భుతమైన రంగులు

మోహన్‌రాం అండ్ కంపెనీ,

రామ్‌నాడ్ రోడ్ :: :: మధుర.

MOHANRAM & CO.,

RAMNAD ROAD, :: :: MADURA.

మదురలో దిగువచోట్ల గూడ దొరకును:

అమృతలాల్ స్టోర్సు . నాజట్టి స్టోర్సు . అల్లి బ్రదర్సు . మనోహరన్ స్టోర్సు
మురలి క్లాత్ స్టోర్సు . ఈశ్వరలాల్ స్టోర్సు . కే. ఐ. జే. అలగిరి స్వామి
చంద్రశేఖర్ స్వదేశి స్టోర్సు . జవహర్ స్టోర్సు . కామధేను హ్యాండ్లూమ్సు.

జాబులు యింగ్లీషులో గాని అరవములో గాని వ్రాయుదు.

మంచుతున్న దుంద - దుమ్మ గదే—ఇవి నాజూకైన మీ ముఖలావణ్యమును చెడుపుచేయును ఆఫగాన్ స్నో ప్రపంచమ తమ రోమలశరీరములు వృద్ధిపొగను. నున్నగాను పుండుటను ఆఫగాన్ స్నోమీద ఆధారపడి వుందురు